


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

గురువారం 03 07- 2025

4 పేజీలు




# మెప్మాలో పౌర సేవలు సత్వరం అందించేందుకు డిజిటల్ విధానానికి శ్రీకారం

మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా నిడదవోలు పురపాలక సంఘంలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లు పంపిణీ

సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆర్పీలకు సూచన

రిసోర్స్ పర్సన్స్ కు పనిభారం, సమయాభావం తగ్గించాలనే ఉద్దేశంతో ట్యాబుల పంపిణీ

ప్రతి ఒక్క రిసోర్స్ పర్సన్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన

మెప్మా, డ్వాక్రాలు సీఎం చంద్రబాబు నాయుడు మానస పుత్రికలు అని మంత్రి దుర్గేష్ వెల్లడి

## డిజిటల్ విధానంతో మెప్మాలో సేవలు మరింత పారదర్శకంగా అందుతాయన్న మంత్రి దుర్గేష్

**నిడదవోలు జూలై 2 మనం న్యూస్** :కార్పొరేషన్ లు, మున్సిపాలిటీల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు త్వరితగతిన సేవలు అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) లో డిజిటల్ విధానానికి శ్రీకారం చుట్టిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.బుధవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు స్థానిక పురపాలక సంఘంలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్ లకు మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్స్ కు పనిభారం, సమయాభావం తగ్గించాలనే ఉద్దేశంతో ట్యాబులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని ట్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌరులు తమకు కావాల్సిన మున్సిపల్, ఇతరత్రా సేవలను అడిగితే త్వరితగతిన అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. తద్వారా ప్రజల చేతిలోనే ప్రభుత్వం ఉంటుందన్నారు.త్వరలోనే ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికే ట్యాబ్ ల ద్వారా ఆన్ లైన్ నమోదు,అవగాహన కల్పించే ఉద్దేశంతో శిక్షణ అందించామని తెలిపారు.ప్రజానీకానికి మరింత త్వరగా సేవలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ రిసోర్స్ పర్సన్ లకు సూచించారు.మెప్మా, డ్వాక్రాలు సీఎం నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రికలు అని ఈ సందర్భంగా అభివర్ణించారు. మహిళల సంక్షేమానికి, సాధికారతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

ఈ డిజిటల్ విధానంతో మెప్మాలో సేవలు మరింత పారదర్శకంగా అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వజీరుద్దీన్, కౌన్సిలర్లు పువ్వల రతీదేవి, శ్రీనివాసరావు, జనసేన నాయకులు మద్దిపాటి ఫణీంద్ర, గుర్రం జేమ్స్, ఫయాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు





# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంచి స్పందన

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలో పాల్గొని ఇంటింటి గృహ సందర్శన చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చిన మంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడు, జులై 02 మనం ప్రతినిధి :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం నూజివీడు నియోజకవర్గం నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలో పాల్గొని ఇంటింటినీ సందర్శించి వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించి వారికి ప్రభుత్వం



నుండి అందుతున్న లబ్ది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలువురు ప్రజలు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఇది బాధ్యత కలిగిన మంచి ప్రభుత్వం అని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు పేరుతో ప్రతి పల్లెలోనూ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రతి పల్లెల్లో తిరుగుతుంటే అద్భుతమైన స్పందన ప్రజల నుండి వస్తోందని ఎక్కడికి వెళ్లినా కూడా ప్రజలు ఇది మా ప్రభుత్వం సుపరిపాలన అందించే మంచి ప్రభుత్వము వారి ఆశలు, ఆకాంక్షలు తీర్చే ప్రభుత్వమని ప్రజలు సంతోషంగా చెప్పుతున్నారని తెలిపారు. గతంలో అరాచక పాలన ప్రభుత్వం ఉన్నదని, ప్రజలను అనేక విధాలుగా భయభ్రాంతులను గురి చేశారని తెలిపారు. సంక్షేమం అంటే అన్ని పథకాలు ఆపేసి నాలుగు పథకాలు అమలు చేయడం కాదు, సంక్షేమం ఇస్తూ అన్ని పథకాలు అమలు చేయడం నాయకుని లక్ష్యమని,రూ .3 వేలు



ఇస్తున్న పెన్షన్ పెద్ద ఎత్తున రూ.4 వేలకు పెంచి పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడి వేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు రూ.10 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. దీపం పథకం, అన్నా క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. తాము బాధ్యతతో ప్రజల కోసం పని చేస్తున్నామనీ, ఇంకా చేయలసింది ఎంతో ఉందన్నారు. సీతారామపురం గ్రామానికి సుపారిపాలతో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనటానికి చేరుకున్న మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. మంత్రి ఇంటికి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వము అందజేసే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకొని, వారు చెప్పే సమస్యలు వింటూ వారు అందజేసిన సమస్యల అర్జీలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు వెంకట్ సురేష్



**ఆచంట జులై 2 మనం న్యూస్ :** ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్వయం శక్తితో మహిళలు ఎదిగేందుకు ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ ఇస్తుందని మాజీ మంత్రి ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ సురేష్ అన్నారు. మంగళవారం ఉదయం ఆచంట మండలం వల్లూరు లో వెనుకబడిన తరగతుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ( టైలరింగ్ ) శిబిరాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ సురేష్ ప్రారంభించారు. ప్రభుత్వ అందిస్తున్న అవకాశాన్ని మహిళలు అందిపుచ్చుకుని 75% హాజరు ఉన్న మహిళలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన్, ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, వైస్ ఎంపీపీ తాళం శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు కేత మీరయ్య కూటమి నాయకులు సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కానూరులో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన





## నిడదవోలు-నరసాపురం ప్రధాన రహదారిపై జరుగుతున్న కల్వర్టు పనుల పరిశీలన

## నడిపల్లికోట వెళ్లే రోడ్డుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ

**నిడదవోలు జూలై 2 మనం న్యూస్** : మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా నిడదవోలు-నరసాపురం ప్రధాన రహదారిపై జరుగుతున్న కల్వర్టు పనులను స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కల్వర్టు పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రయాణీకులు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రజల విజ్ఞప్తి మేరకు కొండాలమ్మ దేవాలయం సమీపంలోని నడిపల్లి నుండి నడిపల్లికోట వెళ్లే రోడ్డు అధ్వాన్న దశకు చేరడంతో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొంత దూరం ప్రజలతో కలిసి మంత్రి దుర్గేష్ రోడ్డుపై నడిచారు. పనులు శరవేగంగా పూర్తి చేస్తామని, మరికొన్ని రోజులు ప్రయాణికులు సహకరించాలని మంత్రి దుర్గేష్ కోరారు. రహదారుల పనుల్లో నాణ్యత పాటించాలన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంతర్గత రహదారులతో పాటు ప్రధాన రహదారులను అభివృద్ధి చేసి చూపించామన్నారు.ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రజలను కోరారు.





# ఆచంట నియోజకవర్గం లో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటా ప్రచారం.

## మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని తనయుడు వెంకట సురేష్.

**ఆచంట జులై 2 మనం న్యూస్ :** ఆచంట నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు



ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట సురేష్ వల్లూరులో ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనపై చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చూసిన ప్రజలు తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలనకు మార్గదర్శకాలు రూపొందిస్తూ పి ఫోర్స్ ప్రజల కోసం సిద్ధం చేస్తున్నారని అన్నారు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల్లో హామీలో భాగంగా సూపర్ సిక్స్ హామీలన్నిటిని అమలు చేస్తున్నామని చెప్పారు. వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినప్పటికీ ముఖ్య మంత్రి చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధిని చేసేందుకు పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ సర్వీసులు నడిపేందుకు దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ ఈ నెలలో వారి ఖాతాలో డబ్బు జమ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి వైస్ ఎంపీపీ తాళం శ్రీను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేతా మీరయ్య, టిడిపి గ్రామ అధ్యక్షులు దేవళ్ళ రమేష్,మాధవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనం

గురువారం 03 - 07 - 2025

# కొండ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన ఇంటింటికి టీడీపి అనే కార్యక్రమం

**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 2 (మనం న్యూస్)**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పిలుపు మేరకు ఈ రోజు జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన ఈరోజు కాకర్ల కాంప్లెక్స్ వద్ద గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి సీనియర్ నాయకులు మండల లక్ష్మణరావు పరిమి సత్యనారాయణ రావూరి కృష్ణ అల్లూరి రామకృష్ణ కౌన్సిలర్స్ కరుటూరి రమాదేవి తెలగారపు జ్యోతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అక్కడ నుండి 16వ వార్డు17వ వార్డు లో

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ అనే కార్యక్రమం ప్రారంభించి పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాది కాలంలో జరిగిన సూపర్ 6 లో భాగంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి అన్నా క్యాంటిన్ పునరుద్ధరణ ఎన్టీఆర్ భరోసా పెంక్షన్స్ పెంపు మెగా డి ఎస్ సి తల్లికి వందనం ఉచిత





గ్యాస్ సిలిండర్స్ఆగస్టు15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రమాణం త్వరలో ఇవ్వబోయే ఆడబిడ్డ నిధి నిరుద్యోగ భృతి కార్యక్రమాలు అమలవుతాయని చిన్న చిన్న షరతుల వల్ల కొంతమందికి పథకాలు అందడం ఇబ్బందిగా ఉన్న విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమర్తి రామ్ కుమార్ బొబ్బర రాజు పాల్ చెరుకూరి శ్రీధర్ గుమ్మడి ప్రసాద్ అబ్బిన దత్తాత్రేయ అల్లూరి రామకృష్ణ మహంకాళి రాంబాబు బూరుగుపల్లి సూరిబాబు గొల్లపూడి శ్రీదేవి షేక్ యాకుబ్ తూటికుంట రాము మారిశెట్టి సత్యనారాయణ తూటికుంట దుర్గారావు మహంకాళి శ్రీనివాసు16వార్డు అధ్యక్ష కార్యదర్శి మహమ్మద్ రఫీ బూత్ఇంచార్జులు17వ వార్డు బ్రహ్మం బూత్ ఇంచార్జులు కంపా రాజేంద్ర కోనేటి చంటి నంగులూరి జగత్ గెడా సుబ్రహ్మణ్యం కొంచాడ ప్రసాద్ చేను ప్రసాద్ క్లస్టర్ ఇంచార్జ్ లు కంచర్ల గణేష్ బేతాళ మురళి కరణం రాంబాబు శీలం గోపి పాకనాటి కాశీ తానిగడప సుమలత కన్నా శ్రీదేవి వేములపాడునాగరాజు మిడతాసురేష్ సుంకర లక్ష్మణరావు చిత్తపురిదుర్గేష్ పాలూరిలక్ష్మణరావు తోట కృపవరంకొత్తూరు సత్తిబాబు, మరియూ వార్డు అధ్యక్ష కార్యదర్శులు బూత్ ఇంచార్జులునాయకులు పాల్గొన్నారుద

# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల సంతృప్తి....

### అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా....

### సుపరిపాలన తొలి అడుగు

### కార్యక్రమంలో మంత్రి రామానాయుడు.






**పాలకొల్లు, జూలై 2,మనం ప్రతి నిధి :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపట్ల ఇంటింటికి, గడపగడపకు ప్రజలు ఆనందంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు పట్ల ప్రజలను అడిగి తెలుసుకోగా ప్రతి ఒక్కరు తమకు పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని ప్రధానంగా తల్లికి వందనం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి 13వేలు చొప్పున , ఉచిత గ్యాస్ సిలిండర్, పెంచిన పెన్షన్ సొమ్ము, గుంతలు లేని రోడ్లు వంటివి అమలు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో , నేటి కూటమి ప్రభుత్వంలో ఏడాది పాలన తీరును బేరిజు వేసుకుంటూ కూటమి ప్రభుత్వ పనితీరును మెచ్చుకుంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ వెయ్యి రూపాయల పెంపు ఐదేళ్లు పట్టగా నేడు ఒకేసారి పెంచి అందజేశామన్నారు. వృద్ధులు, వితంతువులకు వెయ్యి రూపాయలు, దివ్యాంగులకు మూడు వేలు, పది వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. నాడు విధ్వంసం పాలన సాగితే నేడు నిర్మాణ దిశగా పయనిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు ఆశీర్వదించాలని... ప్రజల రుణం తీర్చుకునే విధంగా సేవకునిగా పని చేస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ముందుగా మంత్రి రామానాయుడు కు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, డీసీఎంఎస్ చైర్మన్ పెంచిట్టి చంద్రమౌళి, నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, ఇంటి శ్రీరాములు,కామిశెట్టి అయ్యప్ప నాయుడు, నడపన జగపతి నీలం నారాయణమూర్తి, నడపదన నరసింహస్వామి, బోడపాటి కాశీ విశ్వనాథం , బొబ్బనపల్లి రంగారావు, బల్ల, శ్రీనివాసు, నడపన పురుషోత్తం ( బాబ్జి ) బొబ్బనపల్లి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మెప్మాలో పౌర సేవలు సత్వరం అందించేందుకు డిజిటల్ విధానానికి శ్రీకారం

### మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా నిడదవోలు పురపాలక సంఘంలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లు పంపిణీ

### సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆర్పీలకు సూచన

### రిసోర్స్ పర్సన్స్ కు పనిభారం, సమయాభావం తగ్గించాలనే ఉద్దేశంతో ట్యాబుల పంపిణీ

### ప్రతి ఒక్క రిసోర్స్ పర్సన్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన

### మెప్మా, డ్వాక్రాలు సీఎం చంద్రబాబు నాయుడు మానస పుత్రికలు అని మంత్రి దుర్గేష్ వెల్లడి

### డిజిటల్ విధానంతో మెప్మాలో సేవలు మరింత పారదర్శకంగా అందుతాయన్న మంత్రి దుర్గేష్



**నిడదవోలు జూలై 2 మనం న్యూస్ :** కార్పొరేషన్ లు, మున్సిపాలిటీల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు త్వరితగతిన సేవలు అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) లో డిజిటల్ విధానానికి శ్రీకారం చుట్టిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.బుధవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు స్థానిక పురపాలక సంఘంలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్ లకు మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్స్ కు పనిభారం, సమయాభావం తగ్గించాలనే ఉద్దేశంతో ట్యాబులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని ట్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌరులు తమకు కావాల్సిన మున్సిపల్, ఇతరత్రా సేవలను అడిగితే త్వరితగతిన అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. తద్వారా ప్రజల చేతిలోనే ప్రభుత్వం ఉంటుందన్నారు.త్వరలోనే ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికే ట్యాబ్ ల ద్వారా ఆన్ లైన్ నమోదు,అవగాహన కల్పించే ఉద్దేశంతో శిక్షణ అందించామని తెలిపారు.ప్రజానీకానికి మరింత త్వరగా సేవలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ రిసోర్స్ పర్సన్ లకు సూచించారు.మెప్మా, డ్వాక్రాలు సీఎం నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రికలు అని ఈ సందర్భంగా అభివర్ణించారు. మహిళల సంక్షేమానికి, సాధికారతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ డిజిటల్ విధానంతో మెప్మాలో సేవలు మరింత పారదర్శకంగా అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వజీరుద్దీన్, కౌన్సిలర్లు పువ్వల రతీదేవి, శ్రీనివాసరావు, జనసేన నాయకులు మద్దిపాటి ఫణీంద్ర, గుర్రం జేమ్స్, ఫయాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఈటీటీసీలో బ్లడ్ గ్రూపింగ్ టైపింగ్ శిబిరం

**గాంధీనగర్ జూలై 2 మనం న్యూస్** : సత్యనారాయణపురంలోని ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (ఈటీటీసీ)లో బ్లడ్ గ్రూపింగ్ , టైపింగ్ శిబిరం విజయవంతంగా నిర్వహించారు. డివిజనల్ రైల్వే హాస్పిటల్, విజయవాడలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సమన్వయంతో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాసు, అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ ఎల్. రవికాంత్ విలువైన మార్గదర్శకత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ (ఆరోగ్యం %ఒ% కుటుంబ సంక్షేమం) డాక్టర్ ఎం. జైదీప్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రాణాలను కాపాడడంలో రక్తదానం యొక్క కీలక పాత్రను గురించి వివరించారు. "రక్తదానం అనేది సరిహద్దులను దాటి, ప్రాణాలను నేరుగా రక్షించే ఒక గొప్ప చర్య అని ఆయన పేర్కొన్నారు. మీ రక్త సమూహాన్ని తెలుసుకోవడం అనేది సిద్ధంగా, బాధ్యతాయుతమైన దాతగా ఉండటానికి మొదటి అడుగు. ఇటువంటి శిబిరాల ద్వారా, మా సిబ్బంది మరియు యువతలో స్వచ్ఛంద రక్తదాన సంస్కృతిని పెంపొందించాలని మేము ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఊపునిస్తూ, ఈటీటీసీ ప్రిన్సిపాల్ ఎ. సీతారాం శిక్షణార్థులకు హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు, రక్తదానాన్ని పౌర, మానవతా విధిగా స్వీకరించమని వారిని ప్రోత్సహిస్తున్నారు. "రక్తదానం చేయడం అనేది మార్పు



తీసుకురావడానికి సులభమైన మార్గాలలో ఒకటి,"ఆయన అన్నారు. "ప్రతి శిక్షణార్థి ముందుకు వచ్చి ఈ ప్రాణాలను కాపాడే మిషన్‌లో భాగం కావాలని నేను కోరుతున్నాను. నేటి అవగాహన రేపటి చర్య." రక్త సమూహ, టైపింగ్ పరీక్షలు చేయించుకున్న దాదాపు 50 మంది రైల్వే ఉద్యోగులు, శిక్షణార్థుల నుండి ఈ శిబిరం ఉత్సాహంగా పాల్గొంది. సత్యనారాయణపురం హెల్త్ యూనిట్ సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి ప్రసన్న లక్ష్మి పాల్గొన్న వారికి వ్యక్తిగతంగా రక్త సమూహ ధృవీకరణ పత్రాలను అందజేశారు. 2025 నాటి ఇతివృత్తం "రక్తాన్ని ఇవ్వండి, ఆశను ఇవ్వండి %ఒ% కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం" అనేది ఈ కార్యక్రమం ఉద్దేశమని అన్నారు. డివిజనల్ రైల్వే హాస్పిటల్ భవిష్యత్తులో నిర్వహించే రక్తదాన శిబిరాల్లో పాల్గొనడానికి పాల్గొనేవారు ఆసక్తిని వ్యక్తం చేశారు.

# రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- ఎన్‌హెచ్‌తో పటిష్ట సమన్వయంతో పనిచేయండి
- ప్రమాదాలు రహిత రహదారుల సాకారానికి కృషిచేయాలి
- గన్నవరం విమానాశ్రయం వరకు క్షేత్రస్థాయి పరిశీలన
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ జులై 2 మనం ప్రతినిధి:** విజయవాడ నగరంలోని రహదారులతో పాటు గన్నవరం విమానాశ్రయం వరకు ఉన్న రహదారిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీ ప్రయాణానికి వీలుకల్పించేలా జాతీయరహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులతో మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో





కలిసి గన్నవరం విమానాశ్రయం వరకు రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారులు ఎక్కడైనా దెబ్బతిన్నాయా? విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాల నిర్వహణ ఎలా ఉంది? డ్రెయిన్లు, వంతెనలు, పారిశుద్ధ్యం, రహదారుల వెంబడి పచ్చదనం తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో డ్రెయిన్లలోని మురుగునీరు రహదారులపై పొంగిపొర్లకుండా ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడా గుంతలు అనేవి కనిపించ కూడదని.. రాత్రిపూట పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని సూచించారు. నవ్య రాజధాని అమరావతికి ముఖద్వారమైన విజయవాడ రహదారులు అత్యంత కీలకమైనవని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సమన్వయ శాఖలు పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడా ట్రాఫిక్ సమస్య అనేది లేకుండా చూడాలని.. ప్రమాదాల రహిత రహదారులు లక్ష్యంగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎన్‌హెచ్ పీడీ ఎం.విద్యాసాగర్, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు ఉన్నారు.

# కానూరులో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

### నిడదవోలు-నరసాపురం ప్రధాన రహదారిపై జరుగుతున్న కల్వర్టు పనుల పరిశీలన

### నడిపల్లికోట వెళ్లే రోడ్డుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ









**నిడదవోలు జూలై 2 మనం న్యూస్ :** మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా నిడదవోలు-నరసాపురం ప్రధాన రహదారిపై జరుగుతున్న కల్వర్టు పనులను స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కల్వర్టు పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రయాణీకులు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రజల విజ్ఞప్తి మేరకు కొండాలమ్మ దేవాలయం సమీపంలోని నడిపల్లి నుండి నడిపల్లికోట వెళ్లే రోడ్డు అధ్వాన్న దశకు చేరడంతో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొంత దూరం ప్రజలతో కలిసి మంత్రి దుర్గేష్ రోడ్డుపై నడిచారు. పనులు శరవేగంగా పూర్తి చేస్తామని, మరికొన్ని రోజులు ప్రయాణికులు సహకరించాలని మంత్రి దుర్గేష్ కోరారు. రహదారుల పనుల్లో నాణ్యత పాటించాలన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంతర్గత రహదారులతో పాటు ప్రధాన రహదారులను అభివృద్ధి చేసి చూపించామన్నారు.ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రజలను కోరారు.

# ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు వెంకట్ సురేష్.



**ఆచంట జులై 2 మనం న్యూస్ :** ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్వయం శక్తితో మహిళలు ఎదిగేందుకు ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ ఇస్తుందని మాజీ మంత్రి ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ సురేష్ అన్నారు. మంగళవారం ఉదయం ఆచంట మండలం వల్లూరు లో వెనుకబడిన తరగతుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ( టైలరింగ్ ) శిబిరాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ సురేష్ ప్రారంభించారు. ప్రభుత్వ అందిస్తున్న అవకాశాన్ని మహిళలు అందిపుచ్చుకుని 75% హాజరు ఉన్న మహిళలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన్, ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, వైస్ ఎంపీపీ తాళం శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు కేత మీరయ్య కూటమి నాయకులు సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# 10 తేదీన శ్రీపాద శ్రీవల్లభ గురు బలసిద్ధి వ్రతం



**గాంధీనగర్ జూలై 2 మనం న్యూస్:** ఈ నెల 10 తేదీన శ్రీపాద శ్రీవల్లభ గురు బలసిద్ధి వ్రతం ఏలూరు లాకుల వద్ద కౌత కళావేదిక లో జరుగుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ధర్మ పురుష బిరుదాంకితులు వేముల హజరత్తయ్య గుప్తా తెలిపారు. బుధవారం గాంధీనగర్ నరసింహ నివాస్ లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో కార్యక్రమం ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్త జాతక దోష పరిహారార్థం, రుణ బాధ, సమస్త కార్యసిద్ధికి, కోర్టు కేసులు, కుటుంబ కలహాల విముక్తి, సంపూర్ణ ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి, ఉన్నత విద్యాభ్యాసం, ఉద్యోగాభివృద్ధి,గ్రహ శుభ దృష్టి,గృహ వాస్తు కోసం శ్రీ పాద శ్రీ వల్లభ జాతక గురు బలసిద్ధి వ్రతం వలన చేకూరుతాయి అని , శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణ లో జరుగుతుందని వేముల హజరత్తయ్య గుప్తా తెలిపారు. వేదా చారిటబుల్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని,చైర్ పర్సన్ యడ్లపాటి శిరీష రాణి తెలుపుతూ ముందుగా 9618193027 కి ఫోన్ చేసి రిజర్వు చేసుకోవాలి అని , ఆధ్యాత్మిక వేత్తలు హజరత్తయ్య గుప్తా, శ్రీహరి వ్యాఖ్యానం తో జరుగుతుందని అన్నారు. కార్యక్రమం లో నిర్వహణా సారథి శేష సాయి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలు రమణి సేవలు మరువలేనివి



**యు.కొత్తపల్లి జూలై 2 (మనం న్యూస్) :** ఉపాధ్యాయురాలుగా పేరు మహంతి రమణి విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనివని మండల విద్యాశాఖ అధికారి బి వేణుగోపాల్, యుటిఎఫ్ నాయకులు కొనియాడారు రమణి పదవీ విరమణ సందర్భంగా బుధవారం కొత్తపల్లి సురక్ష ప్యాలస్ లో కొత్తపల్లి మండల యుటిఎఫ్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా పదవీ విరమణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించినప్పటి నుండి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేశారని తెలిపారు ఒకే కుటుంబం గా ఉంటున్న ఉపాధ్యాయుల నుండి రమణి గారు పదవీ విరమణ చేయడంతో కుటుంబ సభ్యులను కోల్పోయినట్టు ఉందని ఉపాధ్యాయులు తెలిపారు దేశం మంచిగా ఉండాలంటే ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు ఈ కార్యక్రమంలో రమణి దంపతులకు ఘనంగా సన్మానించి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బి వేణుగోపాల్, జి పైడిరాజు, జిల్లా ట్రెజరర్ గణేశ్వరరావు, మండల యూటీఎఫ్ నాయకులు, ఇతర యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేస్తున్నాం.

### వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి. - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతులనవీ న్.



**జగ్గంపేట జులై 2: మనంన్యూస్.** కూటమిపాలనలో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా పయనిస్తుందనిజగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తో కలిసి బుధవారం జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో ఏడాది లోపు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో గుర్తు చేశారు. విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి వికాసం దిశగాపయనింపచేస్తున్నామన్నారు. ప్రజల ఆశయాలకు ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. నవీన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, అడపా భరత్ బాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ,కాకర్ల కృష్ణాజీ, తాతిన నాగేశ్వరరావు, గూడపాటి పెద్ద, పిండి రెడ్డమ్మ, ఈర్పిన శ్రీను, దా పర్తి సీతారామయ్య, ఆత్మకూరీ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ర్లు ఏర్పాటు

# ఈటీటీసీలో బ్లడ్ గ్రూపింగ్ టైపింగ్ శిబిరం



**గాంధీనగర్ జూలై 2 మనం న్యూస్** : సత్యనారాయణపురంలోని ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (ఈటీటీసీ)లో బ్లడ్ గ్రూపింగ్ , టైపింగ్ శిబిరం విజయవంతంగా నిర్వహించారు. డివిజనల్ రైల్వే హాస్పిటల్, విజయవాడలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సమన్వయంతో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాసు, అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ ఎల్. రవికాంత్ విలువైన మార్గదర్శకత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ (ఆరోగ్యం & కుటుంబ సంక్షేమం) డాక్టర్ ఎం. జైదీప్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రాణాలను కాపాడడంలో రక్తదానం యొక్క కీలక పాత్రను గురించి వివరించారు. "రక్తదానం అనేది సరిహద్దులను దాటి, ప్రాణాలను నేరుగా రక్షించే ఒక గొప్ప చర్య అని ఆయన పేర్కొన్నారు. మీ రక్త సమూహాన్ని తెలుసుకోవడం అనేది సిద్ధంగా, బాధ్యతాయుతమైన దాతగా ఉండటానికి మొదటి అడుగు. ఇటువంటి శిబిరాల ద్వారా, మా సిబ్బంది మరియు యువతలో స్వచ్ఛంద రక్తదాన సంస్కృతిని పెంపొందించాలని మేము ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఊపునిస్తూ, ఈటీటీసీ ప్రిన్సిపాల్ ఎ. సీతారాం శిక్షణార్థులకు హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు, రక్తదానాన్ని పౌర, మానవతా విధిగా స్వీకరించమని వారిని ప్రోత్సహిస్తున్నారు. "రక్తదానం చేయడం అనేది మార్పు తీసుకురావడానికి సులభమైన మార్గాలలో ఒకటి,"ఆయన అన్నారు. "ప్రతి శిక్షణార్థి ముందుకు వచ్చి ఈ ప్రాణాలను కాపాడే మిషన్‌లో భాగం కావాలని నేను కోరుతున్నాను. నేటి అవగాహన రేపటి చర్య." రక్త సమూహ, టైపింగ్ పరీక్షలు చేయించుకున్న దాదాపు 50 మంది రైల్వే ఉద్యోగులు, శిక్షణార్థుల నుండి ఈ శిబిరం ఉత్సాహంగా పాల్గొంది. సత్యనారాయణపురం హెల్త్ యూనిట్ సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి ప్రసన్న లక్ష్మి పాల్గొన్న వారికి వ్యక్తిగతంగా రక్త సమూహ ధృవీకరణ పత్రాలను అందజేశారు. 2025 నాటి ఇతివృత్తం "రక్తాన్ని ఇవ్వండి, ఆశను ఇవ్వండి %ఴ% కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం" అనేది ఈ కార్యక్రమం ఉద్దేశమని అన్నారు. డివిజనల్ రైల్వే హాస్పిటల్ భవిష్యత్తులో నిర్వహించే రక్తదాన శిబిరాల్లో పాల్గొనడానికి పాల్గొనేవారు ఆసక్తిని వ్యక్తం చేశారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా

# రూ.4.32 కోట్లతో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

### ఈతకోట, రావులపాడు, ఆత్రేయపురం లలో ప్రారంభించిన కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు.










**రావులపాలెం జూలై 02 మనం న్యూస్.** కొత్తపేట నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం రూ.4.32 కోట్లతో ఈతకోట, ఆత్రేయపురం, రావులపాలెం సబ్ స్టేషన్ ల పరిధిలో వివిధ ట్రాన్స్ఫార్మర్లు, కె వి బ్రేకర్లు, ఎల్ టి లైన్లు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈతకోట సబ్ స్టేషన్ పరిధిలో గల ఈతకోట, దేవరపల్లి, వెదిరేశ్వరం, పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం గ్రామాలకు లో వోల్టేజ్ సమస్య తీర్చటానికి గాను రూ. 1.12 కోట్లతో ప్రస్తుతం వున్న 5 మెగా వాట్ల సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యంను 8 మెగావాట్ల ఆంపియర్స్ సామర్థ్యానికి పెంచడం జరిగిందన్నారు. రావులపాడు గ్రామానికి ఇరవై నాలుగు గంటలు నాణ్యమయిన త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయుటకు ఆర్డీఎస్ఎస్ స్కీమ్ లో 1కోటి 50 లక్షల వ్యయంతో రావులపాలెం సబ్ స్టేషన్ లో కొత్త 11 కేవీ బ్రేకర్ ఏర్పాటు చేసి 17 కి.మీ. మేర కొత్త 11 కేవీ %ఴ% ఎల్టీ లైన్లు నిర్మాణం చేసి లోవోల్టేజ్ సమస్య తీర్చటానికి పదకొండు త్రీ ఫేజ్ కొత్త ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనితో రావులపాడు గ్రామంలో పరిశ్రమలు, వాణిజ్య అవసరాలకు విద్యుత్ కొరత ఉండదన్నారు. ఆత్రేయపురం మండలం లొల్ల, వాడపల్లి, మెర్లపాలెం గ్రామాలలో 24 గంటల నాణ్యమయిన 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేయుటకు ఆర్డీఎస్ఎస్ స్కీమ్ లో 1కోటి 70 లక్షల వ్యయంతో ఆత్రేయపురం సబ్ స్టేషన్ లో కొత్త 11 కేవీ బ్రేకర్ ఏర్పాటు చేసి 19 కి.మీ. మేర కొత్త 11 కేవీ %ఴ% ఎల్టీ లైన్లు నిర్మాణం చేసి లోవోల్టేజ్ సమస్య తీర్చటానికి 3 ఫేజ్ పదమూడు కొత్త ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఆయా గ్రామాల్లో వాణిజ్య అవసరాల నిమిత్తం, త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కోసం అందుబాటులో వున్న ఇండస్ట్రియల్ ఫీడర్ నుండి సరఫరా తీసుకోవలసి వచ్చేదని, ప్రస్తుతం కొత్త లైన్ వేయడం వల్ల త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం ఆయా గ్రామాల్లోనే అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ఎఫ్ఐఆర్ దాఖలు చేస్తే ఏమి జరుగుతుంది?" నుండి "ఎఫ్ఐఆర్ తక్షణ న్యాయం తెస్తుంది" వరకు: కొత్త చట్టాలు ప్రజల విశ్వాసాన్ని పెంపొందిస్తాయి




**విశాఖపట్నం జూలై 2 ( మనం న్యూస్ ):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయాత్మక నాయకత్వం మరియు కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా దూరదృష్టి ఫలితంగా, భారతదేశ నేర న్యాయ వ్యవస్థలో ఒక చారిత్రాత్మక మార్పు సాధ్యమైంది. మొదటిసారిగా, స్వతంత్ర భారతదేశం యొక్క విలువలు మరియు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పౌరులకు న్యాయం యొక్క హామీని ఇవ్వడమే కాకుండా, కాలపరిమితి మరియు పారదర్శక పద్ధతిలో దానిని అందుబాటులోకి తెచ్చే చట్టపరమైన నిర్మాణం తయారు చేయబడింది. 'న్యాయ వ్యవస్థపై నమ్మకానికి స్వర్ణ సంవత్సరం' అనే కార్యక్రమాన్ని ఉద్దేశించి కేంద్ర హోం వ్యవహారాలు మరియు సహకార మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, 1860 నుండి భారతదేశంలో అమలులో ఉన్న క్రిమినల్ చట్టాలు, ఐపిసి (ఇండియన్ పీనల్ కోడ్), సిఆర్‌పిసి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లను బ్రిటిష్ పార్లమెంట్ రూపొందించిందని నొక్కి చెప్పారు. పౌరులకు న్యాయం అందించడం కాదు, వలస పాలనను కొనసాగించడం మరియు బ్రిటిష్ పాలకుల ఆస్తి మరియు అధికారాన్ని రక్షించడం వారి లక్ష్యం. ఈ చట్టాల స్ఫూర్తి న్యాయం కాదు, పాలన మరియు అణచివేత. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ వలస చట్టాలను నిలుపుకోవడమే కాకుండా వాటిని మార్చడానికి కూడా ప్రయత్నించలేదు. కానీ ఇప్పుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, దేశం మొదటిసారిగా, స్వతంత్ర భారతదేశం యొక్క విలువలు మరియు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రత కోసం కొత్త చట్టాలను రూపొందించింది. కొత్త క్రిమినల్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మరియు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతదేశంలోని ప్రతి పౌరుడు సమానమని మరియు వారి జీవితం, ఆస్తి, గౌరవం మరియు రాజ్యాంగబద్ధంగా అందించబడిన హక్కులు అత్యున్నతమైనవని భావనపై ఆధారపడి ఉన్నాయి. ఈ కొత్త చట్టాల లక్ష్యం పౌరులకు న్యాయం అందించడం, శిక్షించడం మాత్రమే కాదు - వ్యవస్థీకృత నేరం నిర్వచించబడింది మరియు కఠినమైన శిక్షకు నిబంధనలు చేయబడ్డాయి. ఇప్పుడు బాధితుడికి నిందితుడి కంటే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇది " ఎఫ్ ఐ ఆర్ దాఖలు చేయడం వల్ల ఏమీ జరగదు" అనే ప్రజా భావనను తొలగిస్తుంది మరియు దానిని " ఎఫ్ ఐ ఆర్ దాఖలు చేయడం వల్ల తక్షణ న్యాయం లభిస్తుంది" అనే నమ్మకంతో భర్తీ చేస్తుంది.


కొత్త చట్టాల యొక్క అతిపెద్ద లక్షణం ఏమిటంటే అవి కాలానుగుణ న్యాయాన్ని నిర్ధారిస్తాయి. ఇప్పుడు, నేర దర్యాప్తు నుండి కోర్టు తీర్పు వరకు అన్ని దశలను ఒక నిర్ణీత కాలక్రమంలోకి తీసుకురాబడింది. ప్రతి కోసం ఒక డిజిటల్ రికార్డును తయారు చేస్తారు, ప్రతి కేసును సాంకేతికత ద్వారా ట్రాక్ చేస్తారు మరియు బాధితుడు ప్రతి దశలో సమాచారాన్ని అందుకుంటారు. ఇది పోలీసు మరియు న్యాయ వ్యవస్థలలో పారదర్శకతను తీసుకురావడమే కాకుండా అవినీతి మరియు నిర్లక్ష్యాన్ని కూడా అరికడుతుంది. మోడీ ప్రభుత్వ నాయకత్వంలో రూపొందించిన ఈ కొత్త చట్టాలను అమలు చేస్తున్నప్పుడు, సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించారు. కేసు ప్రాసెసింగ్ వేగంగా మరియు మరింత ఖచ్చితమైనదిగా ఉండేలా చూసుకోవడానికి డిజిటల్ ఫోరెన్సిక్స్, వీడియో కాన్ఫరెన్సింగ్, ఎలక్ట్రానిక్ ఆధారాల గుర్తింపు మరియు రియల్-టైమ్ అప్‌డేట్‌లు వంటి చర్యలు చేర్చబడ్డాయి. ఇప్పుడు, పోలీసు దర్యాప్తులకు పరిమిత సమయం, తప్పనిసరి ఫోరెన్సిక్ ఆధారాలు మరియు కేసు ట్రాకింగ్ వ్యవస్థ చట్టంలో భాగమయ్యాయి. సామాన్యుడు ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లడానికి భయపడడు. బదులుగా, అతను అక్కడికి వెళ్లి స్వేచ్ఛగా మాట్లాడతాడు మరియు అతనికి న్యాయం లభిస్తుందనే నమ్మకం ఉంటుంది. నరేంద్ర మోడీ నాయకత్వంలో, ప్రభుత్వం ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ చట్టాల గురించి అవగాహన ప్రచారాన్ని నిర్వహిస్తోంది, తద్వారా ప్రతి పౌరుడు, న్యాయవాది, పోలీసు అధికారి మరియు న్యాయ అధికారి ఈ చట్టాల స్ఫూర్తిని అర్థం చేసుకుని వాటిని ఆచరణలో పెడతారు. భారత చట్టంలో ఈ మార్పు దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది, ఇక్కడ పౌరులకు సకాలంలో న్యాయం, సమానత్వం మరియు గౌరవం లభిస్తుంది. ఈ కొత్త చట్టాల మొదటి సంవత్సరం విజయం భారతదేశ నేర న్యాయ వ్యవస్థ ఇప్పుడు కొత్త యుగం వైపు పయనిస్తోందనడానికి సానుకూల సూచన - ఈ యుగం లో ప్రజలు ఆలస్యం లేకుండా న్యాయం అందుతుందని దృఢంగా నమ్ముతారు. ఈ కొత్త చట్టాలు పూర్తిగా అమలు చేయబడిన తర్వాత, అంతులేని వాయిదాల చక్రం ముగుస్తుంది మరియు ఎఫ్ ఐ ఆర్ దాఖలు చేసినప్పటి నుండి కేవలం మూడు సంవత్సరాలలో న్యాయం అందించబడుతుంది.

## ఉపాధ్యాయురాలు రమణి సేవలు మరువలేనివి



**యు.కొత్తపల్లి జూలై 2 (మనం న్యూస్) :** ఉపాధ్యాయురాలుగా పేరు మహంతి రమణి విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనివని మండల విద్యాశాఖ అధికారి బి వేణుగోపాల్, యుటిఎఫ్ నాయకులు కొనియాడారు రమణి పదవీ విరమణ సందర్భంగా బుధవారం కొత్తపల్లి సురక్ష ప్యాలస్ లో కొత్తపల్లి మండల యుటిఎఫ్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా పదవీ విరమణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించినప్పటి నుండి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేశారని తెలిపారు ఒకే కుటుంబం గా ఉంటున్న ఉపాధ్యాయుల నుండి రమణి గారు పదవీ విరమణ చేయడంతో కుటుంబ సభ్యులను కోల్పోయినట్టు ఉందని ఉపాధ్యాయులు తెలిపారు దేశం మంచిగా ఉండాలంటే ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు ఈ కార్యక్రమంలో రమణి దంపతులకు ఘనంగా సన్మానించి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బి వేణుగోపాల్, జి పైడిరాజు, జిల్లా ట్రెజరర్ గణేశ్వరరావు, మండల యూటీఎఫ్ నాయకులు, ఇతర యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధినే ప్రజలు ఇష్టపడుతారు



'ఇదే కాళేశ్వరం ప్రాజెక్టు మరో దేశంలో నిర్మిస్తే ప్రజలు జేజేలు కొట్టేవారు. కానీ, ఇంతటి బహుళార్థక ప్రాజెక్టు ఇక్కడ నిర్మిస్తే, ఇక్కడ కూలేశ్వరం అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడుతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ మాటల్లో నిజమున్నది. అభివృద్ధి అనేది నిత్య నూతనం. ప్రభుత్వాలు మారుతుంటాయి. నాయకులూ మారుతారు. వ్యవస్థ శాశ్వతం కాబట్టి ప్రజలకు శాశ్వతకాలం ఉండే అభివృద్ధిని చూపించినప్పుడు తప్పకుండా ఆ ప్రభుత్వానికి పట్టం కడతారు. శాశ్వతమైన అభివృద్ధి అంటే రవాణా రంగానికి సంబంధించిన రోడ్లు, హైవేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, రైల్వే స్టేషన్లు, దవాఖానలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలతో పాటుగా ప్రజలకు అవసరమైన నీరు, విద్యుత్తు మొదలైనవి. ఆసియా ఖండంలోని దేశాలు చైనా, జపాన్, సింగపూర్‌లో జరిగిన అభివృద్ధి గురించి మనం గొప్పగా చెప్పుకొంటాం. ఆసియా ఖండంలోనే ఉన్న పాక్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ గురించి కూడా మాట్లాడుకుంటూ ఛీ ఛీ అంటుంటాం. ఎందుకు ఇలా అంటే చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తారు. 143 కోట్ల జనాభా ఉన్న చైనా 17.79 లక్షల కోట్ల జీడీపీతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ఇండియా జీడీపీ 3.57 లక్షల కోట్లు మాత్రమే. చైనాలో మౌలిక సదుపాయాలైన నిర్మాణ ప్రాజెక్టులు అనేకం ఉంటాయి. ప్రజలకు ఉపయోగపడే విశాలమైన రోడ్లు, వంతెనలు, గంటకు 500 కిలోమీటర్ల వేగంతో నడిచే బుల్లెట్ రైళ్లు, ఆధునిక రీతిలో నిర్మించిన విమానాశ్రయాలు, పెద్ద పెద్ద ఓడరేవులతో ప్రపంచాన్ని శాసించే దిశగా చైనా పరుగులు పెడుతున్నది. మేడ్ ఇన్ చైనా ఉత్పత్తులతో గుండుసూది మొదలు ప్రపంచ జనావళికి అవసరమైన అన్నిరకాల ఉత్పత్తులను చేస్తూ ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేస్తున్నది. ఈ రోజు అమెరికాను శాసించే దిశగా చైనా ఉన్నది. కారణం 'నా దేశం.. నా దేశాభివృద్ధి..' అనే భావన అక్కడి ప్రజల్లో నాటుకొని ఉన్నది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అణుబాంబుల దాడుల్లో హిరోషిమా, నాగసాకి పట్టణాలు ధ్వంసమైనా నిలదొక్కుకొని ప్రపంచ ఎలక్ట్రానిక్ రంగంలో జపాన్ అగ్రభాగంలో ఉన్నది. జపాన్‌లో తయారవుతున్న సోని, పానాసోనిక్, తోషిబా, షార్ప్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు ప్రపంచం మొత్తం వాడుతున్నారు. కాసియో ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు ఈ రోజుల్లో ఫ్యాషన్. కెనాన్ జిరాక్స్ మిషన్ లేని నగరం లేదు. ప్రజలు వాడే కెమెరాలు, వాషింగ్ మెషిన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లలో ఎక్కువ భాగం జపాన్ ఉత్పత్తులే. ప్రజలు వాడే ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు బ్యాటరీలు, ఛార్జర్లు కూడా జపాన్ దేశం తయారు చేసినవే. కారణం నా దేశం నా దేశాభివృద్ధి. ఇక సింగపూర్ అభివృద్ధి అందరికీ తెలిసిందే. చిన్న దేశమైనా అక్కడి ప్రజల క్రమశిక్షణకు ప్రపంచ దేశాలే అబ్బురపడుతాయి. పైన చెప్పిన ఈ మూడు దేశాల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారు. తమ దేశం గురించిన ఆలోచనలే చేస్తారు. అక్కడ కూడా ప్రభుత్వాలు మారినా ప్రజల ఆలోచనలు అభివృద్ధి వైపే ఉంటాయి. కాబట్టి కొత్త ప్రభుత్వాలు వచ్చి రావడంతోనే గత ప్రభుత్వాలు చేసిన పనులపై విచారణలు చేస్తూ, కమిటీలు వేస్తూ, కాలయాపన చేస్తూ కల్లబొల్లి మాటలు మాట్లాడవు. ఇక్కడ అభివృద్ధి గురించి మాట్లాడితే కేసీఆర్ ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో హైదరాబాద్‌లో నిర్మించిన ఫ్లైఓవర్లు, రోడ్లు, వంతెనలు, ఐటీ హబ్స్, అండర్‌పాస్‌లు చూసి నగరంలోని అన్ని సీట్లలో బీఆర్ఎస్‌ను గెలిపించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గా పేరొందిన గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఖాజాగూడ, కోకాపేటలోని ఆకాశ హర్మ్యాలు విదేశీ నగరాలకు తీసిపోవు. ఇక్కడున్న అనేక ఐటీ పార్కులు, షాపింగ్ సెంటర్లు, దవాఖానలు, పాఠశాలలు అన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మితమైనవే. లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఈ ప్రాంతాల్లోనే పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన అనేక ఐటీ పరిశ్రమల్లో వేలమంది పనిచేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ప్రాంతంలో కొన్ని వేల కుటుంబాలు బతుకుతున్నాయి. ఇక గ్రామీణాభివృద్ధికి వస్తే బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, జిల్లాల సంఖ్య పెరిగి పట్టణీకరణ విస్తృత స్థాయిలో పెరిగిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి విపరీతంగా పెరిగింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం అందనంత స్థాయిలో అభివృద్ధి చెందింది. భూముల ధరలు వంద శాతం పెరిగాయి. కారణం.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలి. తెలంగాణ ప్రజల బాగు చూడాలనేది కేసీఆర్ ఆశయం. ఆ ఆశయ సాధనలోనే ఆయన అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. అమలుచేశారు. డబ్బులు లేవని ఆయనెప్పుడూ ప్రజల ముందు మొర పెట్టుకోలేదు. మాటల గారడీలో ప్రజలు ఇంకా ఏదో మహాద్భుతాన్ని ఊహించుకొని ప్రస్తుత ప్రభుత్వానికి ఓటేస్తే గత ఏడాదిన్నరగా ఒక్క పరిశ్రమ, ఒక్క శాశ్వతమైన ప్రాజెక్టు లేదు. తాత్కాలిక పథకాల కన్నా శాశ్వత పథకాలను ప్రజలు ఇష్టపడుతారు. నాటి కాంగ్రెస్, టీడీపీకి పూర్తి భిన్నంగా ఆలోచించి రూపొందించిన పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసింది. ప్రజలు తాము ఏమి కోల్పోయామో ఇప్పుడు ఆలోచిస్తున్నారు. నాటి తెలంగాణను, నేటి తెలంగాణతో పోల్చి చూసుకుంటున్నారు.

# విశాఖపట్నం చరిత్రలో అంతర్జాతీయ క్రూయిజ్ టర్మినల్ ఓ మైలురాయి

### వర్చువల్ గా కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తో కలిసి కార్డేలియా సముద్ర విహార నౌకను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

### రాష్ట్రంలో క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తామని హామీ

### క్రూయిజ్ టూరిజం వల్ల పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్న మంత్రి దుర్గేష్

### అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ఏర్పాటు చేసినందుకు విశాఖ పోర్టు అథారిటీని ప్రశంసించిన మంత్రి దుర్గేష్

### యోగాంధ్ర వేడుకల విజయంలో కీలక పాత్ర పోషించిన వైజాగ్ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కు మంత్రి దుర్గేష్ అభినందన








**విశాఖపట్నం జూలై 2 మనం ప్రతినిధి :** విశాఖపట్నం చరిత్రలో అంతర్జాతీయ క్రూయిజ్ టర్మినల్ ఓ మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం విశాఖలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ విశాఖపట్నం పోర్టులో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ కు వచ్చిన కార్డేలియా సముద్ర విహార నౌకను వర్చువల్ గా పాల్గొన్న కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అలలపై ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభూతులను అందించే విలాసవంతమైన సముద్ర విహార నౌకను ప్రారంభించడం ఆనందంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా నౌకలో కల్పించిన వసతులను, పర్యాటకులకు అందించే సౌకర్యాలను, ప్రయాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన పర్యాటక స్టాళ్లను మంత్రి దుర్గేష్ సందర్శించారు. అనంతరం టెర్మినల్ బిల్డింగ్, స్పెషల్ లాంజ్, టూరిజం ఆపరేటర్స్ కౌంటర్స్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. విశాఖ పోర్టు అథారిటీ అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. విశాఖ పోర్టు అథారిటీ అంతర్జాతీయ క్రూజ్ టెర్మినల్ ఏర్పాటులో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరి కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో వీలైనంత త్వరగా క్రూయిజ్ టూరిజంను అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే పోర్టు కార్యకలాపాల్లో అగ్రగామిగా ఉన్న విశాఖపట్నం ఇకపై క్రూయిజ్ పర్యాటకులకూ సేవలందించనుందన్నారు. విశాఖపట్నం ప్రకృతి సహజ సిద్ధ అందాలు, సుదీర్ఘ సముద్రతీరం, అందమైన సినీ లోకేషన్లు, చారిత్రక కట్టడాలు తదితర అందాలకు నెలవన్నారు. ఈ క్రమంలో టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేసి విశాఖను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. క్రూయిజ్ టూరిజం వల్ల పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నామన్నారు. 2047 నాటికి ఏపీని ప్రపంచంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషిచేస్తామన్నారు. ఈ టెర్మినల్ నిర్మాణంతో విశాఖ ప్రతిష్ఠ మరింత పెరగనుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం ల నేతృత్వంలో ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అంతేగాక రాష్ట్రంలో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. గడిచిన ఏడాదిలో టూరిజం రంగంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టామన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు విభిన్న పర్యాటక ప్రక్రియలు ఆంధ్రప్రదేశ్ లో అందుబాటులోకి తెస్తున్నామన్నారు. విశాఖకు సమీపంలోని తూర్పుగోదావరిలో ఎకో, టెంపుల్, వెల్ నెస్, అడ్వెంచర్ తదితర అన్ని రకాల టూరిజం ప్రక్రియలు అందుబాటులో ఉన్నాయని వైజాగ్ లోనూ ఆ తరహా అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. ఇటీవల విశాఖలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అహర్నిశలు పనిచేసిన విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. కార్యక్రమంలో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలరవాణా సహాయ మంత్రి శాంతను ఠాకూర్, కేంద్ర సెక్రటరీ టీకే రామచంద్రన్ ఐఏఎస్, ఎంపీ శ్రీభరత్, టూరిజం శాఖ స్పెషల్ సెక్రటరీ అజయ్ జైన్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ యాదవ్, విశాఖ పోర్టు అథారిటీ ఛైర్మన్ డా. అంగముత్తున్ తదితరులు పాల్గొన్నారు.